నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

గురువారం 9 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 9, 2023
SURYAPET
పేజీలు PAGES : 12



సూర్యాపేటలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



కోదాడ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, చిత్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి

III లో..

## నేడు బీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్లు

- గులాబీ శ్రేణులతో కలిసి నామినేషన్లకు సన్నద్ధం
- సీఎం కేసీఆర్ సభలు ఉన్న చోట సాదాసీదాగా..
- సూర్యాపేటలో దాఖలు చేయనున్న మంత్రి జగదీశ్‌రెడ్డి
- ఆయా నియోజకవర్గాల్లో నామినేషన్ వేయనున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- బుధవారం కోదాడలో నామినేషన్ వేసిన ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్
- రేపు ఆఖరు తేదీ.. మిగతా పార్టీల అభ్యర్థులు సైతం సిద్ధం

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం కీలక దశకు చేరుకున్నది. ఈ నెల 3న మొదలైన నామినేషన్ల స్వీకరణ 10వ తేదీన ముగియనున్నది. దాంతో ఇవ్వాల, రేపు పెద్దఎత్తున నామినేషన్లు దాఖలు కానున్నాయి. ఇక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులంతా గురువారం నామినేషన్ల దాఖలుకు సిద్ధమయ్యారు. సూర్యాపేటలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి భారీ ర్యాలీతో నామినేషన్ వేయనున్నారు. ఇతర అభ్యర్థులు కూడా ఆయా నియోజకవర్గాల్లో నామినేషన్ల దాఖలుకు రంగం సిద్ధం చేసుకున్నారు. నల్లగొండ, నకిరేకల్, నాగార్జునసాగర్‌లో సీఎం సభలు ఉన్న నేపథ్యంలో సాదాసీదాగా, మిగతా చోట్ల ర్యాలీలతో నామినేషన్లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. కాగా, కోదాడలో బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ బుధవారం భారీ ర్యాలీతో నామినేషన్ వేశారు. భువనగిరిలో నేడు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, రేపు ఆలేరులో ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి నామినేషన్ వేయనున్నారు. నామినేషన్లకు రెండు రోజులు గడువు ఉండడంతో కాంగ్రెస్, బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు సిద్ధమవుతున్నారు.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్8(నమస్తే తెలంగాణ)*

## గులాబీ జెండానే కొండంత అండ

IV లో..

- కాంగ్రెస్, బీజేపీ హామీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- ఇన్నేండ్లు చేయంది ఇప్పుడేదో చేస్తామంటే నవ్వుతుండ్రు
- సీఎం కేసీఆర్ నాయకత్వంపై పెరిగిన మరింత విశ్వాసం
- ఇచ్చిన హామీలకంటే అదనంగా అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌ది
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- కాంగ్రెస్, బీజేపీల నుంచి భారీగా బీఆర్ఎస్‌లో చేరిక

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధి చేశారని, ప్రజలకు గులాబీ జెండానే కొండంత అండ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలో పట్టణానికి చెందిన 19, 34, 35 వార్డుల నుంచి పెద్దఎత్తున కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు సమీపించగానే కొత్త బిచ్చగాళ్లలాగా కాంగ్రెస్, బీజేపీ నాయకులు వచ్చి ఇస్తున్న హామీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్ తిరుగులేని పాలనతో విపక్షాల్లో వణుకు మొదలైందని, అందుకే ఆయా పార్టీల నాయకులు దిక్కుతోచని స్థితిలో నెరవేర్చలేని హామీలతో తిరుగుతున్నారని విమర్శించారు.

*– సూర్యాపేట టౌన్, నవంబర్ 8*

## వృత్తిదారుల జీవితాల్లో వెలుగులు

III లో..





- లాండ్రీలు, సెలూన్లకు 250 యూనిట్ల ఉచిత కరెంట్
- సీఎం కేసీఆర్ చొరవతో ప్రతినెలా రూ.2వేల వరకు ఆదా
- బొగ్గు బాధలు పోయినయి..ఇస్త్రీ సులభమైందంటున్న రజకులు
- నాయీ బ్రాహ్మణులకూ తప్పిన ఆర్థిక భారం

వృత్తిదారుల ఆర్థిక పరిపుష్టికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నది. నాయీ బ్రాహ్మణులు, రజకుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం కేసీఆర్ 250 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నారు. గతంలో బొగ్గు కొనుగోలు చేసి ఇస్త్రీ చేసే రజకులకు, హెయిర్ సెలూన్ దుకాణాలు నడిపే నాయీ బ్రాహ్మణులకు ఫ్రీ కరెంట్ ఇవ్వడంతో ఎంతో ఉపశమనం కలిగింది. ఒక్కొక్కరికి నెలకు రూ.2 వేల రూపాయల వరకు కరెంట్‌తో ఆదా అవుతున్నది. సూర్యాపేట జిల్లాలో 4,600 మందికి ప్రతి నెలా సుమారు రూ.92 లక్షలు మిగులుబాటు అవుతుంది. సమైక్య పాలనలో తమను ఎవరూ పట్టించుకోలేదని, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ తమకు అండగా నిలిచి ఆదుకుంటున్నారని రజకులు, నాయీబ్రాహ్మణులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

*– సూర్యాపేట, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ)*



గరిడేపల్లిలో గంగిరెద్దుల వారి ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

2 లో..

## పని చేసే వారెవరో గుర్తించి ఓటెయ్యాలి

- సీఎం కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం
- మరింత అభివృద్ధికి బీఆర్ఎస్‌కు మరోసారి అవకాశం ఇవ్వాలి
- గంగిరెద్దుల వారి ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



నూతనకల్ మండలం తాళ్లసింగారం రోడ్‌షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్

## అన్నంపెట్టే బీఆర్ఎస్సా.. సున్నం పెట్టే కాంగ్రెస్సా!

6 లో..

- ఎవరు కావాలో ప్రజలు ఆలోచించాలి..
- పనిచేసే వాళ్లను అదరించాలి
- సీఎం కేసీఆర్‌తోనే ప్రజా సంక్షేమం
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్